హైదరాబాద్
13-8-2023
సంపుటి:08
సంచిక: 342
పేజీలు: 4
వెల: రూ.5/-
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
# సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## ప్రధానిని కించపరచలేదు

- 'నీరవ్' వ్యాఖ్యపై క్షమాపణ చెప్పను
- కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి స్పష్టీకరణ
- 'ఇండియా'పేరును ప్రధాని ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్న

3లో



## ఢిల్లీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఐఏఎస్‌లు సహా ప్రభుత్వ అధికారుల బదిలీలు, నియామకాలపై కేంద్రానికి అధికారాలు కట్టబెట్టిన వివాదాస్పద ఢిల్లీ సర్వీసు బిల్లు చట్టంగా మారింది. ఈసారి వర్షాకాలం సమావేశాల్లో వివాదాస్పద బిల్లులైన ఢిల్లీ సర్వీసు బిల్లు, డిజిటల్ డేటా బిల్లుల్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శనివారం ఆమోదించారు. వీటితో పాటు జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు , జన విశ్వాస్ (సవరణ) బిల్లులపై రాష్ట్రపతి సంతకం చేశారు. వీటిలో


3లో



## మనిషి గుండె వరకూ చేరిన మైక్రోప్లాస్టిక్స్!

న్యూఢిల్లీ, మహాసముద్రాల అట్టడుగున మనిషి చేరలేని చోట్లకు కూడా సూక్ష్మస్థాయి ప్లాస్టిక్(మైక్రోప్లాస్టిక్) పదార్థాలు చేరాయి. తాజాగా మనిషి గుండెలోనూ మైక్రోప్లాస్టిక్ పదార్థాలను పరిశోధకులు గుర్తించారు. చైనాలోని బీజింగ్ అంజెన్ ఆస్పత్రికి చెందిన శాస్త్రవేత్తల బృందం ఈ విషయాన్ని తాజాగా వెల్లడించింది. గుండె సర్జరీ చేయించుకున్న 15మంది రోగుల గుండె కండరాలను, రక్తాల నమూనాలను వారు అధ్యయనం చేశారు. దానికి

3లో





## దళిత ద్రోహి జగన్

- ఎస్సీ మంత్రి విశ్వరూప్‌ను నేలపై కూర్చోబెట్టాడు
- మరో మంత్రి నారాయణస్వామిని నిల్చోబెట్టాడు
- కనీస గౌరవం ఇచ్చే మనసు సైకోకు లేదు
- వాట్సాప్‌లో పోస్టు పెడితే కేసు..
- బయటకు వచ్చి మాట్లాడితే జైలు: లోకేశ్
- పెదకూరపాడులో యువగళానికి ప్రజలు బ్రహ్మరథం

గుంటూరు, ముఖ్యమంత్రి జగన్ దళితుల పాలిట ద్రోహిగా మారాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ విమర్శించారు. కొవిడ్ సమయంలో దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్‌తో మొదలు పెట్టి, తనను ప్రశ్నించిన ఎంతోమందిని చంపించాడని నిందించారు. యువగళం పాదయాత్ర 182వ రోజు(శనివారం) పల్నాడు జిల్లా

మిగతా 3లో

# విపక్షాలు పారిపోయాయి

## మణిపూర్ పై లోక్ సభలో చర్చించనీయలేదు



- మణిపురీలకు ద్రోహం చేశాయి
- ప్రతిపక్షాల నిజ రూపాన్ని బట్టబయలు చేయండి
- బీజేపీ శ్రేణులకు ప్రధాని పిలుపు

న్యూఢిల్లీ: విపక్ష పార్టీలపై ప్రధాని నరేంద్ర మోదీ పెద్దపెట్టున విరుచుకుపడ్డారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్‌సభ నుంచి పారిపోయాయని ఎద్దేవా చేశారు. దాన్ని దేశమంతా వీక్షించిందన్నారు. మణిపూర్ హింసాకాండపై చర్చ విషయంలో వాటికి చిత్తశుద్ధే లేదని ఆరోపించారు. మణిపూర్ ప్రజలకు అవి ద్రోహం ప్రజా సంక్షేమం కంటే స్వార్థ రాజకీయాలకే విపక్షాలు ప్రాధాన్యమిచ్చాయని దుమ్మెత్తిపోశారు. దాంతో కీలక సమస్యలకు పార్లమెంటులో చర్చ ద్వారా పరిష్కారం సాధించే సువర్ణావకాశం చేజారిందని ఆవేదన వెలిబుచ్చారు. దేశవ్యాప్తంగా విపక్షాలు వ్యాప్తి చేస్తున్న ప్రతికూల భావజాలాన్ని తమ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. పశ్చిమ బెంగాల్లో పంచాయతీ రాజ్ పరిషత్‌ను ఉద్దేశించి శనివారం మోదీ వర్చువల్‌గా మాట్లాడారు.

**వారికి రాజకీయాలే ముఖ్యం**

రెండు రోజుల క్రితమే విపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని 140 కోట్ల భారతీయుల ఆశీర్వాదంతో ఓడించామని మోదీ అన్నారు. 'అలాగే వారు వ్యాప్తి చేస్తున్న ప్రతికూలతనూ ఓడించాం. మణిపూర్ అంశంపై చర్చించాలని కేంద్రం భావిస్తోందంటూ పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలయ్యే ముందే విపక్షాలకు లేఖ రాశామని. కానీ ఏం జరిగిందో మీరంతా చూశారు. దానిపై చర్చను అవే అడ్డుకున్నాయి. అంతటి సున్నిత అంశంపై చర్చ జరిగి ఉంటే మణిపూర్ ప్రజలకు కాస్త ఊరటన్నా దక్కి ఉండేది. సమస్యకు కొన్నయినా పరిష్కారాలు దొరికి ఉండేవి. కానీ మణిపూర్ హింసాకాండకు

మిగతా 3లో

## గ్రూప్-2 వాయిదా

- తేదీలను మార్చాలని సీఎం కేసీఆర్ ఆదేశం
- ట్విటర్‌లో మంత్రి కేటీఆర్ వెల్లడి.. పరీక్షలు నవంబరులో నిర్వహించే చాన్స్
- వాయిదా కోరుతూ అభ్యర్థుల ఆందోళన, హైకోర్టు జోక్యంతోనే నిర్ణయం
- ఎదురుదెబ్బ తప్పదని భావించి వెనకడుగు.. ప్రణాళిక లోపంతోనే ఇబ్బందులు

హైదరాబాద్,: నిరుద్యోగుల ఆందోళన ఫలించింది! గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈనెల 29, 30 తేదీల్లో జరగాల్సిన పరీక్షల తేదీలను మార్చాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఇతర పరీక్షల అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా టీఎసపీఎస్సీతో చర్చించి తదుపరి తేదీలను ఖరారు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు. ఈ మేరకు మంత్రి కేటీఆర్ శనివారం రాత్రి ట్విటర్‌లో వెల్లడించారు. అభ్యర్థులు కూడా పరీక్షలను మూడు నెలలపాటు వాయిదా వేయాలని కోరుతున్నందున, గ్రూప్-2 పరీక్షలను నవంబరు



మిగతా 3లో

## ముఖ్యమంత్రే దొంగ

### ఆయన పేషీలోనే దొంగ సంతకాలు చేస్తున్నారు: పవన్



- సింహాచలం, విశాఖ చర్చి భూముల కబ్జా
- ఉత్తరాంధ్రపై పడి భూములు దోచేస్తున్నారు
- మోదీ, అమిత్ షా దృష్టిలో విశాఖ అక్రమాలు
- త్వరలోనే అక్రమార్కులపై చర్యలు మొదలు
- చర్చి స్థల వివాదం వల్లే ఎంపీ కుటుంబం కిడ్నాప్
- విశాఖ పర్యటనలో జనసేన అధినేత పవన్
- చోరీకి గురవుతున్న ప్రజల వ్యక్తిగత డేటా
- వలంటీర్ల వద్ద కుటుంబాల సమాచారం
- ప్రభుత్వానికి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు
- వలంటీర్ చేతిలో హత్యకు గురైన వృద్ధురాలి
- కుటుంబానికి జనసేనాని పరామర్శ

మిగతా 3లో



## మణిపూర్ సమస్యను కామెడీగా మార్చేస్తారా?

- మోదీ! నీకెంత ధైర్యం!
- ప్రధానిపై రాహుల్ ధ్వజం
- నువ్వూ, నీ మంత్రులు నవ్వుకుంటారా?
- 2 గంటల ప్రసంగంలో మణిపూర్ కు 2 నిమిషాలేనా!

మిగతా 3లో

## చిన్నారిని మింగిన చిరుత

- తిరుమల నడక మార్గంలో ఘోరం
- నెల్లూరుకు చెందిన ఆరేళ్ల బాలికపై దాడి చేసిన మృగం
- లాక్కెళ్లి.. మెడ, తల, కుడి కాలును తినేసి మాయం
- సమీపంలోని ఓ కొండపై మృతదేహం గుర్తింపు
- కుమారుడి తలనీలాలకు వచ్చిన కుటుంబంలో విషాదం

తిరుమల:: తిరుమల నడక మార్గంలో ఘోరం చోటు చేసుకుంది. అలిపిరి కాలినడక మార్గంలో తల్లిదండ్రులతో కలసి వెళ్తున్న ఆరేళ్ల బాలికపై చిరుత దాడిచేసి హతమార్చింది. నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలేనికి చెందిన ఆటో డ్రైవర్ దినేశ్‌కుమార్ కుటుంబ సభ్యులతో పాటు శుక్రవారం

# సంపాదకీయం

## 'యస్, సెక్రటరీ' బాటలో ఢిల్లీ సర్కార్!

జాతీయ రాజధాని ప్రాంత క్లుప్తంగా ఢిలీ ప్రజలకు, ప్రాతినిధ్య ప్రభుత్వాన్ని కలిగి ఉండే హక్కు ఉన్నది. 1992లో పార్లమెంటు వారి ఆకాంక్షను నెరవేర్చింది. ఢిల్లీకి ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తూ రాజ్యాంగంలో అధికరణ 239ఎఎను చేర్చింది. నాటి నుంచి నిర్ణీత కాల వ్యవధిలో ఢిల్లీ ఎన్‌సిటి ప్రభుత్వానికి ఎన్నికలు జరుగుతున్నాయి. తొలి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది. ఆ తరువాత వరుసగా మూడు ఎన్నికలలో కాంగ్రెస్ గెలిచింది. బీజేపీ ముఖ్యమంత్రులు మదన్ లాల్ ఖురానా, సాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ (1993-98), కాంగ్రెస్ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ (1998 -2013) వివిధ లెఫ్టినెంట్ గవర్నర్ల (ఎల్‌జి)తో అధికరణ 239ఎఎ కింద కలిసి పనిచేయడంలో ఎటువంటి చిక్కులు, సమస్యల నెదుర్కోలేదు. కాంగ్రెస్, కొత్తగా ఏర్పడిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) లపై విజయం సాధించేందుకు ఢిల్లీకి పూర్తి స్థాయి రాష్ట్ర ప్రతిపత్తి కల్పిస్తామని 2013 శాసనసభ ఎన్నికలలో బీజేపీ హామీ ఇచ్చింది. అయితే ఢిల్లీ ప్రజలు దానికి అధికారమివ్వలేదు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ జాతీయ రాజధాని ప్రాంత ప్రభుత్వంపై నియంత్రణ సాధించేందుకు నిశ్చయించుకుంది. అధికరణ 239ఎఎకి బీజేపీ సర్కార్ చెప్పిన భాష్యాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. శాసన స్ఫూర్తితో నిర్ణయం తీసుకున్నది. దీంతో నిజమైన అధికారాలు అన్నీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కాకుండా ప్రజలు ఎన్నుకున్న ఢిల్లీ ప్రభుత్వానికి దఖలయ్యాయి. బీజేపీ మరింత మొండి కేసింది. 'సర్వీసుల' (అంటే ప్రభుత్వాధికారులు)పై నియంత్రణ అధికారాలు అన్నీ లెఫ్టినెంట్ గవర్నర్‌కే ఉండాలనే వాదన ప్రారంభించింది. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికే 'సర్వీస్'లపై సంపూర్ణ నియంత్రణాధికారాలు ఉండాలనే తన అభిప్రాయాన్ని 2023 మే 11న సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. ఈ కొత్త తీర్పు వెలువడిన కొద్ది రోజులకే ఢిల్లీ 'సర్వీస్' లను తన నియంత్రణలోకి తీసుకునేందుకు కేంద్రం ఒక ఆర్డినెన్స్ జారీ చేసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో ఆ ఆర్డినెన్స్‌కు చట్ట ప్రతిపత్తి కల్పించేందుకే ఉభయ సభలలో ఒక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించారు. ఢిల్లీ బిల్లుపై చర్చ ఊహించిన విధంగానే జరిగింది. 'రాజ్యాంగ బద్ధత'కు ఒక పరిమిత అ ర్థాన్ని మాత్రమే బీజేపీ ఇచ్చింది. రాజ్యాంగ నిబంధనలలో దేనినీ ఆ బిల్లు ఉల్లంఘించలేదని స్పష్టం చేసింది ఢిల్లీ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్షాలు వాదించాయి. తమ వాదనకు మద్దతుగా పలు ఆధారాలు చూపాయి. తుది మాటను సుప్రీంకోర్టు వివేకానికి వదిలివేయడమే మంచిది. అసలు ఢిల్లీ బిల్లుపై చర్చలో ముఖ్య అంశాలకు కాకుండా అప్రధాన విషయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని నేను గట్టిగా భావిస్తున్నాను. యుక్తమైన, అభిలషణీయమైన ప్రభుత్వ నమూనా ఏది? వివిధ దేశాలలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వేర్వేరు విధాలుగా ఉన్నాయి. సైనిక నియంతృత్వం (ఆఫ్రికా దేశమైన నైజెర్ దీనికొక సరికొత్త ఉదాహరణ). ఏక పార్టీ నియంతృత్వం (చైనా), అధ్యక్ష తరహా ప్రభుత్వం (అమెరికా), అధ్యక్ష తరహా%--%పార్లమెంటరీ విధానాల సంయుక్త ప్రభుత్వం (ఫ్రాన్స్), బహుళ %--%పార్టీ ప్రభుత్వాలు (యూరోపియన్ దేశాలు) ఉన్నాయి. హంగరీలో ఎన్నిక ద్వారా అధికారంలోకి వచ్చిన నియంతృత్వ ప్రభుత్వమున్నది. సరే, పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు బ్రిటన్ జన్మ స్థానమని మరి చెప్పనవసరం లేదు. ఇన్ని రకాల ప్రభుత్వ నమూనాలలో ఏది ఉత్తమమైనది? మన రాజ్యాంగ నిర్మాణ సభ సమగ్రంగా చర్చించింది. బ్రిటన్‌లో ఉన్న వెస్ట్ మినిస్టర్ నమూనా పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే ఉత్తమోత్తమమైనదని రాజ్యాంగ సభ స్పష్టంగా నిర్ణయించింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునాదులు ఏమిటి? ప్రజలు ఎన్నుకున్న చట్ట సభబీ పార్లమెంటులోని ప్రతీ సభ్యుడు ఒక నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఉండడంబీ ప్రధానమంత్రి (లేదా ముఖ్యమంత్రి) ఆధ్వర్యంలో ఒక మంత్రి మండలి ఉండడంబీ ఈ మంత్రి మండలి పార్లమెంటు (లేదా శాసనసభ)కు జవాబుదారీగా వ్యవహరించాలిబీ పార్లమెంటు సమస్తంగా ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. రాజ్యాంగం సృష్టించిన సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మొదలైన రాజ్యాంగ సంస్థలు ఉండాలి. అవసరాలనుబట్టి సివిల్ సర్వీస్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

## జర్నలిస్టులకు కేటాయించిన 5 బ్లాకులతోపాటు మరో 3 బ్లాకులు కేటాయించాలి

**తొర్రూరు,,సమ సమాజం:** తొర్రూరులో ఇటీవల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పెద్దమనసు చేసుకొని వర్కింగ్ జర్నలిస్టుల కోసం అన్నారం రోడ్డులో నిర్మించే డబుల్ బెడ్ రూమ్ లలో 5 బ్లాకులు 40 మంది జర్నలిస్టులకు కేటాయించారని ఆ 5 బ్లాక్ లతోపాటు మరో 3 బ్లాకులు కేటాయించి వర్కింగ్ జర్నలిస్టులందరికీ రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేసి ఆర్థిక ఇబ్బందులతో ఇంటి అద్దెలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ రెండు పడక గదుల ఇండ్లు మంజూరు చేయాలని యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (యూజెడబ్ల్యూఏ) రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య మంత్రి దయామయుడు దయన్నను కోరారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో పనిచేస్తున్న బడా జర్నలిస్టుల చేతుల్లో వివక్షతను ఎదుర్కొంటున్న వర్కింగ్ జర్నలిస్టులు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జీతాలు లేకుండా వృత్తిలో కొనసాగుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిలా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. ఇటీవల 5 బ్లాకులు కేటాయించి 40 మంది జర్నలిస్టులకు మంత్రి ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారని,, 40 మందిలో గతంలో కూడా బిలో ప్రవర్టీ కింద ఇండ్ల జాగాలు కొంతమంది తీసుకున్నారని వారికి కూడా మరోసారి అందజేసి నిజమైన నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు మొండి చేయి చూపడం సరికాదని అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గతంలో ఇండ్ల జాగాలు తీసుకున్న వారు, మరియు వారి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ స్కేలు జీతం తీసుకుంటున్న వారి విషయంలో విచారణ చేసి నిక్కచ్చిగా పనిచేస్తున్న నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు రెండు పడక గదుల ఇండ్లు అందజేయాలని ఆయన కోరారు. సీనియర్ జర్నలిస్టులమని చెప్పుకుంటూ గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇండ్ల జాగాలు తీసుకొని ఇల్లు నిర్మించుకొని కనీసం ఆ ఇండ్లలో ఉండకపోవడంతో ఆ ఇండ్లలో పిచ్చి చెట్లు మొలిచి ఉన్నాయని ఈ విషయాన్ని మంత్రి పెద్ద మనసుతో గమనించి అలాంటి వారికి అందజేయకుండా ప్రభుత్వం అందజేసే ఇండ్లలో ఉండే నిరుపేద వారికి ఇస్తే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను ప్రభుత్వాన్ని మరిచిపోకుండా కృతజ్ఞత భావంతో ఉంటారని తెలిపారు. వారి స్వలాభం కోసమే ఆరు నెలల క్రితం జర్నలిజం వృత్తిలో కి వచ్చిన వారి ముఖ్య అనుచరులకు, బంధువులకు మాత్రమే రెండు పడక గదుల ఇల్లు ఇవ్వాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకే మాయ మాటలు చెబుతూ మంత్రిని తప్పుదోవ పట్టించేలా ప్రయత్నిస్తున్న బడా విలేకరుల విషయంలో మంత్రి పునరాలోచించు కోవాలని.. ఆ ఐదు బ్లాకులతోపాటు మరో మూడు బ్లాకులు కేటాయించి వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్లు అందజేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు చేను రామకృష్ణ, వేర్పుల మహేష్, అంకం సురేష్, రెడ్డబోయిన దిలీప్, పున్నం సారయ్య, మహేందర్, దాసు, కుక్కల కృష్ణ, వీరాంజనేయులు, పూర్ణచందర్, శ్రీకాంత్, బొచ్చు మురళి, రమేష్, శేఖర్, పస్థం సాంబ, సోమేశ్, యాకస్వామి, ఐలయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు కాంగ్రెస్ టికెట్ రాదని తెలుసు అయినా బలవంతపు

# ఆత్మ వంచన !



## గుండెల్లో గుబులు... మేకపోతు గంభీరం

### త్వరలో మునుగోడు రాజకీయాల్లో పెను మార్పులు

## కాంగ్రెస్ అభ్యర్థిగా రాజగోపాల్‌రెడ్డి ?

### స్వయం ప్రకటిత ఎమ్మెల్యే అభ్యర్థి చల్లమల్ల ఆశలకు తూట్లు !

### మైలేజీ కోసం పాదయాత్రలు చేస్తున్న చలమల్ల !?



- రాజగోపాల్ కోసం కాంగ్రెస్ క్యాడర్ ఎదురు చూపు
- రాజగోపాల్‌రెడ్డి బీజేపీకి గుడ్‌బాయ్ చెప్పే ఛాన్స్

- కొనసాగుతున్న ప్రజాచైతన్య యాత్ర
- మహిళలకు 250, పురుషులకు 500
- ప్రత్యేక టీషర్ట్ వారికి 800
- వెహికిల్‌కు 2000
- భారీగా ఖర్చు అవుతున్న వేళ షాకింగ్ న్యూస్
- ఎటూ పాలుపోక సందిగ్ధంలో చలమల్ల




**హైదరాబాద్,ఆగస్టు12 (సమ సమాజం):** ప్రచార రథాలు, భారీ సెటప్‌తో గడపగడపకు చల్లమల్ల పేరుతో ప్రజాచైతన్య యాత్రలో భాగంగా చల్లమల్ల నాలుగో రోజు పూర్తి చేసుకున్నారు. అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం రాజగోపాల్‌రెడ్డి బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరి మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లుగా తెలుస్తుంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలోకి వెళ్లిన చలమల్ల పాదయాత్రలో మహిళలకు 250, పురుషులకు 500, ప్రత్యేక టీషర్ట్ దరించిన సిబ్బందికి 800, మీటింగ్‌కు హాజరైన వెహికిల్స్‌కు 2000ల రూపాయల చొప్పున, బీరూ, బిర్యానీలు పంచుతూ యాత్రలు కొనసాగిస్తున్నారని సమాచారం. ఇదంతా జరుగుతున్న నేపధ్యంలో రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి రావడం వల్ల చల్లమల్ల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ఛాన్స్ ఉండటంతో చల్లమల్ల డైలామాలో పడ్డారు. అసెంబ్లీ ఎన్నికల కమిటీలో బట్టీ, ఉత్తమ్‌లు కీలకం కాగా, అధినాయకత్వం ప్రియాంకా గాంధీ, డికే శివకుమారులు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను దగ్గరగా మా నీటర్ చేయనుండటంతో చల్లమల్ల గురువైన రేవంత్ పప్పులు ఉడుకే పరిస్థితులు లేవు. ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పావులు కదుపుతున్నట్లు సమాచారం. అన్ని దారులు మూసుకు పోయిన చల్లమల్లకు కంటి మీద కునుకు లేకుండా పోయిందని, తన సన్నిహితులతో చెప్పుకుంటున్నారనే విషయం పొలిటికల్ సర్కిల్లో చక్కర్లు కొడుతుంది. మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిని అని స్వయం ప్రకటితుడిగా చెప్పుకున్న చల్లమల్లకు టికెట్ రాదని తెలుసు అని, అయినా ఇప్పుడు ఆత్మవంచన చేసుకొని, పాదయాత్ర చేస్తున్నాడని, ఎన్నికల సమయానికి అనుకూలమైన దారులు వెతుక్కొని ముందుకు సాగడం ఒక్కటే శరణ్యం అయ్యిందని, తన మైలేజీని పెంచుకునేందుకు పాదయాత్ర తోడ్పడుతుందని భావిస్తున్నట్లు వినికిడి.

టీపీసిసి రేవంత్ ఆశీర్వాదం ఉంటే అంతా సవ్యంగా సాగుతుందని భావించిన చల్లమల్లకు గుండెల్లో అనుబాంబు పేలినంత పనైపోయింది. ఓ దిక్కు జర్నలిస్టును బెదిరించిన కేసులో ఉచ్చు బిగుస్తుండటం, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరుతున్నట్లు సమాచారం రావడం, ఈ రెండింటి నేపథ్యంలో ముందుకు వెళ్ళాలో., వెనుకకు తగ్గాలో తెలియక సతమతమౌతున్నట్లు సన్నిహితుల దగ్గర తన అభిప్రాయాన్ని పంచుకున్నట్లు సమాచారం.

## ఏకశిల హౌసింగ్ సెల్ఫ్ అఫిడవిట్ల స్వీకరణ ప్రారంభం

**హన్మకొండ ,సమ సమాజం:** ఏకశిలా జర్నలిస్టు హౌసింగ్ మ్యూచువల్ ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జర్నలిస్టుల సెల్ఫ్ అఫిడవిట్ స్వీకరణ. కార్యక్రమాన్ని ఏకశిలా హౌసింగ్ సొసైటీ సలహాదారుడు కే అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ అడిగిన సొసైటీ సభ్యుల సెల్ఫ్ అఫిడవిట్ ల పై సొసైటీల నాయకులు సూచించిన మేరకు సభ్యుడు లేదా భార్యా, పిల్లలు, ప్రభుత్వం నుండి స్థలము లేదా ఇల్లు లబ్ధి పొందలేదనీ సెల్ఫ్ ఆవిడవిట్ సమర్పించేందుకు కలెక్టర్ ఆమోదం తెలిపారు.సభ్యులు ఇచ్చే సెల్ఫ్ అఫిడవిట్ గ్రూపులో పెట్టామని తెలిపారు. దాన్ని ప్రింట్ తీసుకొని, సొసైటీ సభ్యత్వం సంబంధిత రిసిప్ట్, అక్రిడేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్సులను బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఏకాశిలా సోసైటీ కౌంటర్లో అందజేయాలని ఆయన సూచించారు. 13వ తేదీ ఆదివారం చివరి తేదీగా నిర్ధారించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సెల్ఫ్ అఫిడవిట్ సమర్పించిన సభ్యుల పేర్లను మాత్రమే కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# హయత్ నగర్ డివిజన్ కాలనీవాసులచే సమీక్ష సమావేశాలు

### ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,సమ సమాజం:** ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ పరిధి నందు పలు సమస్యలను ఎదుర్కొంటున్న సూర్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,మిదాని కాలనీ, సీతారామపురం కాలనీ,డిఫెన్స్ కాలనీ,సూర్య తేజ కాలనీ,కమర్షియల్ టాక్స్ కాలనీ,ఆంధ్ర బ్యాంక్ కాలనీ,ఆర్టీసీ మజ్దూర్ కాలనీ,ఆనంద్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,విద్యా నగర్ కాలనీవాసులచే కలిసి మిదాని కాలనీ కమ్యూనిటీ హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు.దానిలో భాగంగా ముందుగా సూర్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల కోరిక మేరకు వారి యొక్క కాలనీ నందు పర్యటించారు.దానిలో భాగంగా సబ్ రోడ్లు నిర్మించాలని కోరారు.అనంతరం మిదాని కాలనీ నందు తిరిగి చుట్టుపక్కల కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులచే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మీ యొక్క హయాంలోనే ప్రతి కాలనీలకు మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగింది అని తెలిపారు.అలాగే దాదాపుగా డ్రైన్స్ నిర్మాణం కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.కొన్ని కొన్ని చోట్ల డ్రైన్స్ నిర్మాణం చేయాలని కోరారు.ప్రస్తుతం రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.అలాగే కొన్ని కాలనీల యందు పార్కులు కబ్జాకు గురికాకుండా చూడాలని కోరారు.అలాగే మిదాని కాలనీ నందు ఉన్న పార్క్ స్థలంలో నర్సరీ ఏర్పాటు చేయడం జరిగిందని,దానిని మరొక్క చోటుకు తరలించి ఒక చిల్డ్రెన్ పార్క్ నిర్మాణం చేపట్టాలని కోరారు.అలాగే కొన్ని పార్కుల్లో గోడలు నిర్మించాలని సూచించారు.అలాగే కొన్ని పార్కులు రాత్రి పూట మందుబాబులకు అడ్డాగా మారడం జరిగింది అని తెలిపారు.రాత్రి పూట పెట్రోలింగ్ పెంచాలని కోరారు.అవసరం ఉన్న చోట్ల స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ముందుగా త్రాగునీరు,డ్రైన్స్ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.అనంతరం ప్రాధాన్యత క్రమంలో మిగతా పనులు చేయడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే మిదాని కాలనీ నందు ఉన్న పార్క్ స్థలంలో నర్సరీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.దానిని మరొక్క చోటుకు తరలించి రోబోయే తరాలకు చిన్నారులకు ఒక అద్భుతమైన చిల్డ్రెన్ పార్క్ నిర్మాణం చేపడుతాము అని హామీ ఇచ్చారు.పిల్లలకు చదువుతో పాటు ఆట,పాటలు కూడా ముఖ్యం అని తెలిపారు.అలాగే పార్కులు కబ్జా కాకుండా పార్కుల చుట్టూ ప్రహారిగొడలు నిర్మించి అట్టి ప్రభుత్వ స్థలాలు కాపాడుకుంటాము అని హామీ ఇచ్చారు.అలాగే పోలీస్ అధికారులచే మాట్లాడి పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే ప్రభుత్వ ఓపెన్ స్థలాలు కబ్జా కాకుండా మీరు కూడా మీ యొక్క సహాయ,సహకారాలు అందగించాలని సూచించారు.మీ యొక్క దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలు నా దృష్టికి తీసుకొని రావాలని కోరారు.అలాగే మిగిలిపోయిన అన్ని కాలనీల నందు సబ్ రోడ్స్ పనులను అతి త్వరలోనే ప్రారంభిస్తాము అని హామీ ఇచ్చారు.నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు.ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి.వాటిని కూడా ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని తెలిపారు.ఇట్టి నియోజకవర్గన్నీ అభివృద్ధి విషయంలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దాడమే తన లక్ష్యం అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్,మల్లేష్ ముదిరాజ్,కృష్ణ రెడ్డి,స్కైలాబ్ మరియు వివిధ కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

# ఇళ్ల మంజూరు ప్రక్రియ కేవలం కాగితాలకే పరిమితం.

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల, సమ సమాజం:** ఇళ్ల మంజూరు ప్రక్రియ కేవలం కాగితాలకే పరిమితం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనపడుతుంది ఉమ్మడి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో అమలు చేసే ఏ సంక్షేమ కార్యక్రమమైనా పారదర్శకత గా ఉండేలా ఆన్లైన్ విధానం అమలు చేసేవాళ్ళు,గృహ లక్ష్మి పథకం కోసం ప్రత్యక్ష విధానం అమలు చేయడంలో అభ్యంతరం ఏమిటని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే లెక్కలు లేవు, కనీసం దరఖాస్తు చేసుకున్న వారికి రశీదు కూడా ఇవ్వడం లేదని జీవన్ రెడ్డి మండిపడ్డారు. అర్హత ఉన్న వారికి రాకపోతే ప్రశ్నించే అవకాశం కోల్పోతున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర రెడ్డి ఇళ్ల మంజూరు అర్హత ప్రాతిపదికన, రాజకీయ జోక్యం లేకుండా అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోకన్నా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మెరుగైన రీతిలో అమలు చేయాల్సి ఉన్నా, ఆ మేరకు అమలు చేయడం లేదన్నారు. 2018 కు ముందు మాత్రమే డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేశారు. 2019 తర్వాత డబుల్ బెడ్రూం ఇళ్ల మంజూరు కనుమరుగు అయ్యాయని అన్నారు. ఇంటి నిర్మాణం కోసం ప్రత్యామ్నాయంగా నాలుగేళ్లు హౌసింగ్ స్కీమ్ అమలు చేయలేదని ఎమ్మెల్సీ దుయ్యబట్టారు. స్వంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునెందుకు 2022-23 లో రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల ఇళ్ల నిర్మాణం కోసం బడ్జెట్ లో రు.12,000 కోట్లకు ఆమోదం తెలిపినా ఒక్క ఇల్లు కట్టలేదు,ఇళ్ల మంజూరు కూడా ఇవ్వలేదని, 2023-24లో కూడా 4లక్షల ఇళ్ల నిర్మాణం కోసం కూడా మరో మారు రు.12,000 కోట్లు ఆమోదం తెలిపారు. ఆగస్టు చివరి నాటికి ఇళ్ల మంజూరు పత్రం ఇస్తే ఇళ్లు ఎప్పుడు కట్టుకుంటారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, గాజంగి నందయ్య, కళ్లేపల్లి దుర్గయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రే దొంగ

విశాఖపట్నం, రాష్ట్రంలో ముఖ్యమంత్రే దొంగ అని, ఆయన పేషీలోనే దొంగ సంతకాలు చేసేస్తున్నారని, అయినా ఆయనకు చీమ కుట్టినట్టు కూడా లేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఏ మతానికి చెందిన వారి భూములనైనా దోచుకోవడమే వైసీపీ నేతల ధ్యేయమని విమర్శించారు. విశాఖలో అటు సింహాచలం భూములు, ఇటు క్రిస్టియన్ చర్చి భూములు దోచేశారని ఆరోపించారు. విశాఖలో జరుగుతున్న భూ దందాలు, అక్రమాలన్నీ ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్‌షా దృష్టిలో ఉన్నాయని చెప్పారు. తూర్పుతీరంలో విశాఖ ప్రశాంతంగా ఉండాలని వారూ కోరుకుంటున్నారని, ఇక్కడి అక్రమార్కులపై త్వరలోనే చర్యలు మొదలవుతాయన్నారు. రాష్ట్రంలో అధికారం మారగానే దోపిడీ చేసిన భూములన్నీ బయటకు లాగి, జగన్‌ను కోర్టులు చుట్టూ తిప్పుతామని హెచ్చరించారు. శనివారం విశాఖలో సిరిపురం జంక్షన్‌లో సీఎన్‌బీసీ చర్చి స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. అది 18 వేల గజాల స్థలమని, వేల కోట్ల రూపాయల విలువ చేస్తుందని, వైసీపీ నేతలు తప్పుడు పత్రాలతో చేజిక్కించుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర క్రిస్టియన్ పోరాట సమితి తన దృష్టికి ఈ విషయం తీసుకువచ్చిందన్నారు. విశాఖపట్నం ఎంపీ కుటుంబం కిడ్నాపునకు కారణం కూడా ఈ భూ వివాదమేనని ఆరోపించారు. కిడ్నాపర్లు ఎంపీ కుటుంబ సభ్యులను తీవ్రంగా వేధించినా, బయటకు చెప్పుకోలేకపోవడానికి, నోరెత్తకపోవడానికి కారణం వివాదమేనన్నారు. దీనిని ఆనుకునే ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన మూడు వేల గజాల స్థలాన్ని కూడా ఆక్రమించారని, జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ పోరాటంతో అధికారులు వెనక్కి తీసుకున్నారన్నారు. క్రిస్టియన్ చర్చి స్థలంపై సుప్రీం కోర్టు, హైకోర్టుల్లో కేసులు ఉన్నాయని, అక్కడ ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని స్టేటస్ కో ఉందన్నా రు. అయినా వైసీపీ నాయకులు తప్పుడు జీవోలు చూ పించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. జగన్‌కు, వైసీపీ నాయకులకు ఏ మతానికి చెందిన భూమైె నా ఒకటేనని, ఆక్రమించేసుకుంటున్నారన్నారు. తెలంగాణాలో కూడా ఇలాగే చేస్తే అక్కడి నుంచి తరిమి కొట్టారన్నారు. దీంతో ఉత్తరాంధ్ర, విశాఖపై పడి ఇలా భూములు దోచేస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్ర కోసం ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు అలా పోరాడాలని పిలుపునిచ్చారు. "మాస్టర్‌ప్లాన్ 2047 చూపిం చి, ముందుగానే నిర్మాణంలో చర్చి స్థలం పోతున్నదని చెప్పి జీవీఎంసీ నుం చి రూ.68 కోట్ల విలువైన టీడీఆర్ ఎంపీ తీసుకున్నారు. ఇది అన్యాయం. భూములు కోల్పోయిన వారికి టీడీఆర్ ఇవ్వడానికి ఏళ్ల సమయం తీసుకుంటున్న అధికారులు వీరికి మాత్రం వెంటనే ఇచ్చేశారు. విశాఖపట్నం ఎంపీ భార్యాబిడ్డలను కిడ్నాప్ చేస్తే వారిపై పోరాటం చేయకుండా, సిగ్గు లేకుండా ఇక్కడి నుంచి పారిపోతానని ప్రకటించడం ఏమిటి? వెళ్లిపోవాలనుకుంటే ముందు పదవికి రాజీనామా చేయాలి" అని పవన్ అన్నారు.

**నాపై సవాలక్ష ఆంక్షలు**

"నేను రోడ్డు మీదకు రాకూడదు, కారు దిగకూడదు, ఎక్కడికీ వెళ్లకూడదు, ప్రజలకు నమస్కారం చేయకూడదు.. ఇలా సవాలక్ష ఆంక్షలు పెడుతున్నారు. జనసేన తిరుగుబాటు ప్రారంభించింది. ప్రజలు కూడా పోరా టం చేస్తేనే జగన్ పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలుగుతుంది" అని అన్నారు.

# విపక్షాలు పారిపోయాయి

(మొదటి పేజీ తరువాయి)

మూల కారణానికి సంబంధించిన వాస్తవాలు విపక్షాలను ఎంతో బాధిస్తాయి. కనుక కావాలనే చర్చను జరగనీయలేదు. అసలు పార్లమెంటులో ఏ చర్చ జరగడమూ వారికి ఇష్టం లేదు. ప్రజల బాధ వాటికి పట్టదు కావాల్సిందల్లా కేవలం రాజకీయాలు' అంటూ తూర్పారబట్టారు. విపక్షాల నిజ రూపాన్ని దేశ ప్రజల ముందు బట్టబయలు చేయాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'ప్రజల విశ్వాసమే నాకు స్ఫూర్తినిస్తుంది. నా ఆత్మవిశ్వాసాన్ని, ఉత్సాహాన్ని పెంపొందిస్తుంది' అని అన్నారు.

**మమతది అరాచక పాలన**

గత నెల బెంగాల్‌లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విపక్షాలను భయభ్రాంతులను చేసేందు కు పాలక తృణమూల్ కాంగ్రెస్ భాయోతోత్పాతానికి, బెదిరింపులకు దిగిందని విమర్శించారు. పైగా ప్రజాస్వామ్య పరిరక్షకుల్లా పోజు లు కొడుతోందని మండిపడ్డారు.

# ప్రధానిని కించపరచలేదు

న్యూఢిల్లీ: మణిపూర్ హింసపై లోక్‌సభలో మాట్లాడనందుకే నీరవ్ అనే మాటను వాడాను తప్ప, ఆయన్ను కించపరచడానికి కాదని కాంగ్రెస్ ఎంపీ ఆధిర్ రంజన్ చౌదరి చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మణిపూర్ హింసపై ప్రధానమంత్రి మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ మొదట్నుంచీ డిమాండ్ చేస్తోందని చెప్పారు. ప్రధాని మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయే సరికి 'నీరవ్'అనే మాటను వాడానే తప్ప వేరే ఉద్దేశం లేదన్నారు. నీరవ్‌కు నిశ్శబ్దం అనే అర్థం ఉందన్నారు. పార్లమెంట్‌లో ఎవరినైనా అగౌరవపరచాలనే ఆలోచన తనకు లేశ మాత్రమైనా లేదని చెప్పారు. ఏదైనా మాట అన్ పార్లమెంటరీగా అనిపిస్తే తొలగించేందుకు నిబంధనల ప్రకారం స్పీకర్‌కు అధికారముందని చౌదరి తెలిపారు. ఒకరి ప్రతీకార, అహంకార వైఖరికి తానెందుకు క్షమాపణ చెప్పాలని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షం గళం వినిపించకుండా చేసేందుకే బీజేపీ నేతలు పథకం ప్రకారం అనుచిత విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. తన సస్పెన్షన్‌ను తిరోగమన చర్యగా ఆయన అభివర్ణించారు. ఉరితీసిన తర్వాత విచారణను ఎదుర్కోవాల్సిన పరిస్థితిలో తనను ఉంచారంటూ వ్యాఖ్యానించారు. సస్పెన్షన్‌పై చట్టపరంగా ముందుకెళ్లేందుకు గల అవకాశాలను పరిశీలిస్తానన్నారు. అనుచిత ప్రవర్తన కారణంతో అధిర్ రంజన్ చౌదరిని గురువారం లోకసభ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆయనపై సభా హక్కుల కమిటీ నివేదిక ఇచ్చేవరకు సస్పెన్షన్ కొనసాగనుంది. భారత్, ఇండియా ఒక్కటే అయినప్పుడు ప్రధాని మోదీ మాత్రం ప్రతిపక్ష 'ఇండియా'కూటమి పేరును ఎందుకు వ్యతిరేకిస్తున్నారో అర్థం కావడం లేదని ఆధిర్ రంజన్ చౌదరి అన్నారు. 'అంత శక్తిమంతుడైన మోదీకి ఇండియా పదంతో వచ్చిన ఇబ్బందేమిటి? భారత్, ఇండియా రెండూ ఒక్కటేనని రాజ్యాంగం కూడా చెప్పింది. అయినా బీజేపీ నేతలు రెండింటి మధ్య తేడాలు చూపిస్తున్నారు'అని అధిర్ రంజన్ చౌదరి పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఘర్షణలకు మణిపూర్ పరిణామాలకు పోలిక లేదని, అక్కడ మానవీయ సంక్షోభం నెలకొని ఉందని చెప్పారు. మణిపూర్‌లో పరిస్థితులు దేశంపై ప్రభావం చూపుతున్నాయని కేంద్రం భావిస్తే పరిష్కరించేందుకు మరింతగా కృషి చేయాలని సూచించారు.

# గ్రూప్-2 వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

నెలలో నిర్వహించే అవకాశం ఉందని అధికార వర్గాలు వివరిస్తున్నాయి. నిజానికి, ఆగస్టు నెల్లోనే గురుకుల బోర్డుతోపాటు టీఎస్‌పీఎస్సీ తదితర పరీక్షలు కూడా ఉండటంతో గ్రూప్-2ను కనీసం మూడు నెలలపాటు వాయిదా వేయాలంటూ అభ్యర్థులు కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. విద్యార్థులకు మద్దతుగా అశోక్‌నగర్‌లోని పలు కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు కూడా ఆందోళన నిర్వహించారు. పరీక్షలు వాయిదా వేయాలంటూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం డిమాండ్ చేశారు. శనివారం ఇద్దరూ గృహ నిర్బంధంలో ఉంటూనే దీక్ష నిర్వహించారు. మరోవైపు, ఈనెల 14వ తేదీలోపు ప్రభుత్వం తన నిర్ణయాన్ని తెలపాలని హైకోర్టు ఆదేశించింది. విద్యార్థులకు మద్దతుగా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఆందోళనకు సిద్ధమవుతోంది. అన్ని వైపుల నుంచీ ఒత్తిడి తీవ్రమవుతుండడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిన అనివార్య పరిస్థితులు నెలకొన్నాయి. మరో 3-4 నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున పరీక్షలను వాయిదా వేస్తే.. ఎన్నికల తర్వాతే జరపాల్సి ఉంటుందని టీఎస్‌పీఎస్సీ వర్గాలు ఇప్పటికే ఓ అంచనాకు వచ్చాయి. ఇదే విషయాన్ని హైకోర్టులోనూ తెలపాలని భావించాయి. అయితే, మొండిగా ముందుకెళ్తే మరింత ఇబ్బందికర పరిస్థితి వస్తుందని అంచనా వేసిన ముఖ్యమంత్రి.. అన్ని విషయాలను బేరీజు వేసుకునే వాయిదా విషయాన్ని ప్రకటించారు. పోటీ పరీక్షల నోటిఫికేషన్ల విషయంలో ప్రభుత్వానికి స్పష్టత లేకపోవడం, ప్రత్యేకంగా జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడంతోనే చివరి నిమిషంలో వాయిదా వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా టీఎస్‌పీఎస్సీ, గురుకుల బోర్డు మధ్య సమన్వయ లోపం ఈ పరీక్షల వాయిదాకు ప్రధాన కారణం. సాధారణంగా గురుకుల నియామక బోర్డు తన నియామకాలను వేసవి సెలవుల్లో చేపడుతుంది. ఏడాది ఆఖర్లో నోటిఫికేషన్లు జారీ చేసి మే, జూన్ నెలల్లో పరీక్షలు నిర్వహిస్తుంది.

# దళిత ద్రోహి జగన్

(మొదటి పేజీ తరువాయి)

పెదకూరపాడు నియోజకవర్గంలోని గారపాడు నుంచి లగడపాడు మీదగా పెదకూరపాడుకు చేరుకొంది. అక్కడ దళితులతో లోకేశ్ ముఖాముఖీ సమావేశమయ్యారు. లోకేశ్ మాట్లాడుతూ 'అమరావతి రాజధానిలో దళిత రైతులపైనే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయించిన ఘనుడు. ఏమి నేరం చేశారని దళిత రైతులకు సంకెళ్లు వేసి జైలుకు తీసుకెళ్లారు? జగన్ అద్భుతంగా నటిస్తాడు. ఆయన నటనకు మా మామయ్య బాలకృష్ణ కూడా సరితూగలేరు. ఒక్క అవకాశం అని వద్దన్నా ముద్దులు పెడితే మీరు ఐస్ అయిపోయారు. ఇప్పుడు దళితులకు సంక్షేమం, సబ్సిడీ రుణాలు ఏమీ లేవు. వైసీపీ ప్రభుత్వంలో దాడులు, అవమానాలే వారికి మిగిలాయి.. మంగళగిరిలో అమరావతి దళిత రైతులను పరామర్శించేందుకు నేను వెళితే నాపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాడు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన వద్ద పని చేసే ఎస్సీ కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యంని అతి కిరాతకంగా చంపి వాళ్ల ఇంటికే పంపించిన క్రూరుడు. దళితుడిని చంపినందుకా ఆయనకు వైసీపీ కార్యకర్తలు సన్మానాలు చేస్తోన్నది? తాడిపత్రిలో దళిత సీఐ ఆనందరావు వీళ్ల వేధింపులు భరించలేకే ఆత్మహత్యకు యత్నించారు. పుంగనూరు జిల్లాలో దరిద్రుడు, పాపాల పెద్దిరెడ్డి ఉన్నాడు. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ఒక దళితుడిని రాత్రికి రాత్రి పెద్దిరెడ్డి చంపించాడు. గతంలో దళితులపై ఎక్కడైనా చిన్న దాడి చేస్తే దళిత సంఘాలు, నాయకులు పెద్దఎత్తున స్పందించి ఆందోళనలు నిర్వహించే వారు. వారంతా ఏమైపోయారో అర్థం కావడం లేదు. వాట్సాపలో పోస్టు పెడితే కేసు. బయటకు వచ్చి మాట్లాడితే జైలు. ఇలా అందరూ భయపడిపోయేలా చేశాడు జగన్. జగన్ దళితులకు పీకింది ఏమీ లేదని నేను అంటే వైసీపీ సోషల్ మీడియా కుక్కలు జగన్ అనే పదాన్ని తీసేసి తప్పుగా అర్థం వచ్చేలా పోస్టులు పెట్టాయి. జగన్ తన మంత్రివర్గంలోని దళిత మంత్రులను కూడా గౌరవించడం లేదు.



# చిన్నారిని మింగిన చిరుత

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం తిరుపతికి చేరుకున్నారు. ఐదేళ్ల కుమారుడు లిఖిత్ తలనీలాలు సమర్పించేందుకు భార్య శశికళ, కుమార్తె లక్షిత, మరో ఐదుగురు కలసి మధ్యాహ్నం 3గంటలకు అలిపిరి నుంచి తిరుమలకు నడక మొదలుపెట్టారు. రాత్రి 7.30గంటల సమయంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో వారి కుమార్తె లక్షిత(6) కన్పించకపోవడాన్ని గుర్తించారు. పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆ చిన్నారి ఆచూకీ లభించకపోవడంతో దగ్గర్లోని సెక్యూరిటీ సిబ్బంది ద్వారా రాత్రి 10.30గంటలకు పోలీసులకు సమాచారమిచ్చారు. సీఐలు జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ సిబ్బందితో అడవిలో గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం నడక మార్గానికి 150అడుగుల దూరంలో ఓ కొండపై లక్షిత మృతదేహాన్ని గుర్తించారు. ఆమె మెడ, తలతో పాటు కుడికాలును చిరుత తినేసి పోయినట్టు గుర్తించారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి ఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించారు. శ్రీవారికి తమ కుమారుడి తలనీలాలు సమర్పించేందుకు వచ్చి కుమార్తెను కోల్పోయామంటూ లక్షిత తల్లి శశికళ రోదనలు రుయాస్పత్రిలో చూపరులను కంటితడి పెట్టించాయి. తొలుత చిన్నారిపై దాడి చేసింది ఎలుగుబంటి అని డీఎఫవో చెప్పుకొచ్చారు. అయితే పోస్టుమార్టం తరువాత చిరుత దాడేనని ప్రాథమికంగా తేల్చారు. లక్షితపై చిరుత దాడి చేసిన ప్రదేశానికి కిలోమీటరు దూరంలోని ఏడో మైలు వద్ద జూన్ 22న కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన కౌశిక్(4) అనే బాలుడిపై చిరుత దాడి చేసిన విషయం తెలిసిందే. అదృష్టవశాత్తు చిన్నపాటి గాయాలతో ఆ బాలుడు సురక్షితంగా బయటపడ్డాడు. అటవీ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో పడిన చిరుతను దట్టమైన అడవిలో విడిచిపెట్టారు. అయితే పట్టుబడింది పిల్ల చిరుత అని, తల్లి చిరుత నడకమార్గానికి సమీపంలోనే తిరుగుతోందన్న అనుమానంతో బోన్లను అలాగే ఉంచారు. రెండు నెలలు గడవకముందే చిరుత దాడిలో ఓ బాలిక హతమైపోయింది. దీంతో టీటీడీపై విమర్శలు మొదలయ్యాయి. తొలుత ఘటన జరిగినప్పుడే తగిన జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఇంత దారుణం జరిగేది కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**10 లక్షల ఎక్స్‌గ్రేషియా: భూమన**

చిరుత దాడిలో మృతిచెందిన లక్షిత కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. బాలిక కనిపించడం లేదని తెలియగానే అ?ధికారులు, సిబ్బంది వెంటనే గాలింపు చర్యలు చేపట్టారన్నారు. ఇందులో ఎవరి తప్పూ లేదని చెప్పారు.

# మణిపూర్ సమస్యను కామెడీగా మార్చేస్తారా?



వయనాడ్: మణిపూర్ హింసాకాండ వంటి అతి తీవ్రమైన సమస్యను ప్రధాని నరేంద్ర మోదీ నవ్వులాటగా మార్చేశారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. వయనాడ్ ఎంపీ అయిన ఆయన అనర్హత వేటు తొలగాక శనివారం తొలిసారి కేరళలో పర్యటించారు. కాల్పెట్టలో యూడీఎఫ్ బహిరంగ సభలో మాట్లాడారు. మణిపూర్ సమస్యను విపక్షాలు పార్లమెంటు దాకా తీసుకెళ్లి చర్చకు పెట్టినా దానిపై మాట్లాడటానికి కూడా మోదీ ఇష్టపడలేదని ఆరోపించారు. 'అవిశ్వాస తీర్మానంపై చర్చకు బదులిస్తూ మోదీ 2 గంటల 13 నిమిషాల సేపు ప్రసంగించారు. అందులో ఏకంగా 2 గంటల పాటు కాంగ్రెస్ గురించి, నా గురించి, విపక్ష ఇండియా కూటమి గురించి... ఇలా అన్నింటి గురించీ మాట్లాడారు. అంతసేపూ మోదీ, ఆయన మంత్రివర్గ సహచరులు అన్నింటి మీదా జోకులు వేశారు. నవ్వుకున్నారు. కానీ అసలు సమస్య మణిపూర్ హింసాకాండ గురించి మాట్లాడేందుకు మాత్రం మోదీ కేటాయించింది కేవలం రెండంటే రెండే నిమిషాలు! భారత్ అనే భావనకే మణిపూర్‌లో తూట్లు పొడిచారు' అని మండిపడ్డారు. భారత్ అనే భావనకే తూట్లు పొడిచే వాళ్లు జాతీయవాదులు ఎలా అవుతారని రాహుల్ ప్రశ్నించారు.

**మణిపురీల దుస్థితి చూసి.. చలించిపోయా**

మణిపూర్ పర్యటన సందర్భంగా అక్కడి బాధితుల దుస్థితి చూసి ఆపాదమస్తకం చలించిపోయానని రాహుల్ గుర్తు చేసుకున్నారు. తన 19 ఏళ్ల రాజకీయ జీవితంలో అంతటి దారుణ పరిస్థితులను ఎన్నడూ చూడలేదని ఆవేదన వెలిబుచ్చారు. బీజేపీయే తన స్వార్థ ప్రయోజనాల కోసం మణిపూర్ ప్రజల మధ్య నిలువునా చీలిక తెచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొనాలంటే కనీసం ఐదేళ్లయినా పడుతుందని అభిప్రాయపడ్డారు. ' పునరావాస కేంద్రాల్లో ఒక మహిళ చెప్పింది విని కన్నీరు పెట్టా. కొడుకును ఆమె కళ్ల ముందే చంపారు. మిగతా అందరూ కుటుంబాలతో ఉంటే ఆమె మాత్రం ఒంటరిగా పడుకుని కనిపించింది. మీ వాళ్లెక్కడ అని అడిగితే ఎవరూ మిగల్లేదంటూ ఏడ్చేసింది. తన పక్కన పడుకున్న కొడుకును కళ్ల ముందే కాల్చేస్తే రాత్రంతా శవం పక్కనే గడిపానని గుర్తు చేసుకుంది. తనెలాగూ తిరిగి రాదని గుండె రాయి చేసుకుని పారిపోయి ప్రాణాలు దక్కించుకున్నానని చెప్పింది. ఆ ఘోర కలి గురించి చెప్తూ కూడా వణికిపోయింది. ఇంకో బాధిత మహిళ తనకు జరిగిన దారుణాలను తలచుకున్నంత మాత్రాన్నే స్పృహ తప్పి పడిపోయింది. మణిపూర్‌లో ఇలాంటి దారుణ గాథలు వేలాదిగా ఉన్నాయి.

# ఢిల్లీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ పాలనాధికారాల బిల్లు (జాతీయ రాజధాని ప్రాంత సవరణ బిల్లు), డిజిటల్ డేటా (డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ బిల్లు) బిల్లులపై పార్లమెంటులో విపక్ష పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదిలీలపై ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికే అధికారం ఉంటుందని సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన వెంటనే కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నీ కేంద్రానికే కట్టబెడుతూ ఆర్డినెన్స్ తెచ్చింది. దీనిపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్‌కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ, ఇతర విపక్ష పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రతిపక్షాల నిరసనల మధ్య ఈ బిల్లుని మొదట లోక్‌సభ, ఆ తర్వాత రాజ్యసభ ఆమోదించాయి. ఇప్పుడు రాష్ట్రపతి సంతకంతో చట్టంగా మారింది. అదే విధంగా డిజిటల్ డేటా ప్రొటెక్షన్ బిల్లును మణిపూర్ అంశంపై ప్రతిపక్షాల నినాదాల మధ్య మూజువాణి ఓటుతో ఉభయ సభలు ఆమోదించాయి. ఈ బిల్లులో విపక్ష పార్టీలు కొన్ని సవరణలు సూచించినా ప్రభుత్వం చేపట్టలేదు.

# మనిషి గుండె వరకూ చేరిన మైక్రోప్లాస్టిక్స్!

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన వివరాలను ది అమెరికన్ కెమికల్ సొసైటీ జర్నల్‌లో ప్రచురించారు. "5 మిల్లీమీటర్లకంటే తక్కువ వైశాల్యం కలిగిన మైక్రోప్లాస్టిక్ అవశేషాలు నోరు, ముక్కు లేదా ఇతర రంధ్రాల ద్వారా శరీరంలోకి ప్రవేశించేందుకు అవకాశం ఉంది. ఇవి గుండెలోకి కూడా చేరుతున్నాయా అన్న కోణంలో మా అధ్యయనాన్ని నిర్వహించాం. రోగుల గుండె కండరాలతో పాటు రక్తం నమూనాలను కూడా పరిశీలించాం. పదుల నుంచి వేలాదిగా మైక్రోప్లాస్టిక్ ముక్కలను కండరాల్లో గుర్తించాం. ఇక రక్తం నమూనాలు అన్నింటిలోనూ ప్లాస్టిక్ అవశేషాలున్నాయి. గుండె కండరాల్లో మొత్తంగా తొమ్మిది రకాలైన ప్లాస్టిక్‌ను గుర్తించాం. వీటిలో ప్రధానంగా మిథైల్ మిథాక్రిలేట్, పాలీవినైల్ క్లోరైడ్(పీవీసీ), పాలీఎథిలిన్ టెరిఫ్తాలేట్(పీఈటీ) ఉన్నాయి. ఈ ప్లాస్టిక్‌లు మనం రోజూవారీ వినియోగించే వస్తువుల్లో, దుస్తుల్లో, వివిధ పదార్థాల్లో ఉంటాయి.

# కేంద్రంలో రాబోయేది సంకీర్ణమే

**మన బలం లేకుండా ఎవరూ ప్రధాని కాలేరు మంత్రి కేటీఆర్**



**భువనగిరి ,సమ సమాజం:** కేంద్రంలో తప్పకుండా సంకీర్ణ ప్రభుత్వమే ఏర్పడతదని, మన బలం లేకుండా ఎవరూ ప్రధానమంత్రి అయ్యే పరిస్థితి అక్కడ ఉండదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ అభివృద్ధి పనులకు మంత్రి జగదీశ్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేనేత వారోత్సవాల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ఆలిండియా హ్యాండ్లూమ్ బోర్డు, ఆలిండియా పవర్ లూమ్ బోర్డు, ఆలిండియా హ్యాండిక్రాఫ్ట్ బోర్డు రద్దు చేసిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హౌసింగ్ కమ్ వర్క్ షెడ్డు కార్యక్రమాన్ని కూడా రద్దు చేసింది. పనికొచ్చే పథకాన్ని ఉంచకుండా రద్దు చేసింది మోదీ ప్రభుత్వం. 75 ఏండ్లలో ఏ కేంద్ర ప్రభుత్వం చేయని తప్పు ఈ ప్రధాని చేస్తున్నారు. చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ విధించిన దుర్మార్గమైన ప్రధాని మోదీ. మునుగోడు ఎన్నికల సందర్భంగా వేల సంఖ్యలో ఉత్తరాలు రాశాం. జీఎస్టీ ఎత్తేయాలని కోరాం. కేసీఆర్ కూడా చండూరు వేదికగా మోదీకి అభ్యర్థించారని కేటీఆర్ గుర్తు చేశారు. రాష్ట్రంలో మనమే గెలుస్తాం. అందులో అనుమానమే లేదు. రాష్ట్రంలో మనమే గెలుస్తాం. అందులో అనుమానమే లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ మూడోసారి ముచ్చటగా మీ అందరి ఆశీర్వాదంతో సీఎం అవుతారు. చేనేతపై జీఎస్టీ విధించిన మోదీని ఓడించాలి. కేంద్రంలో కూడా మనం ఉండాలి. కేంద్రంలో తప్పకుండా సంకీర్ణ ప్రభుత్వమే ఏర్పడతది. మన బలం లేకుండా ఎవరూ ప్రధానమంత్రి అయ్యే పరిస్థితి అక్కడ ఉండదు. కేంద్రంతోని కొట్లాడే వాళ్లు కావాలి. కేంద్రం మెడలు వంచే నాయకుడు కావాలి. కేసీఆర్ లాంటి నాయకుడు ఇక్కడ ఎవర్ని నిలబెట్టినా గెలిపించాలి. పార్లమెంట్‌లో మన మాట నెగ్గించుకోవాలి. నెగ్గించుకోకపోతే మన నేతన్నల బతుకులు బాగు పడవు. మోదీ ఉన్నంతకాలం.. ఆయన ఆడిచ్చే డూడూ బసవన్నలు ఉన్నంతకాలం, ఢిల్లీకి బానిసలు ఉన్నంత కాలం పరిస్థితులు మారవు. తప్పకుండా మన పాత్ర ఢిల్లీలో ఉండాలి. కేసీఆర్ లాంటి దమ్మున్న దక్షత కలిగిన నాయకుడు రేపు కేంద్రంలో పాత్ర పోషించే పరిస్థితి రావాలి. రావాలంటే మీ ఆశీర్వాదం ఉండాలి. పద్మశాలి సోదరుల కోసం కోకాపేటలో రెండున్నర ఎకరాల స్థలంలో భవనం కట్టిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. చేనేత రుణాల మాఫీ.. కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తాం..

హ్యాండ్లూమ్, పవర్ లూమ్ కార్పొరేషన్లు ఏర్పాటు చేసుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. టెస్కోను బలోపేతం చేస్తున్నాం. సొసైటీకి ఎన్నికలు కావాలంటే వెంటనే పెడుతాం. మాకేం అభ్యంతరం లేదు. కార్మికులు బాగుపడాలనేది మా ఆలోచన. మనసున్న నాయకుడు మంచి సీఎం ఉంటే అన్ని పనులు అవుతాయి. రైతు రుణమాఫీ అవుతదా అనుకున్నారు. కేసీఆర్ కరోనా వల్ల నష్టపోయిండు.. రుణమాఫీ చేయడని కాంగ్రెసోళ్లు అనుకున్నారు. కేసీఆర్ మాటిచ్చిండు అంటే.. తప్పడు కాబట్టే.. 19 వేల కోట్లతో రెండోసారి రైతు రుణమాఫీ చేస్తున్నారు. చేనేత రుణమాఫీ కూడా ఇది వరకు చేశాం. మళ్లీ చేనేత రుణాల మాఫీ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని కేటీఆర్ తెలిపారు.

# గ్రూప్-2 వాయిదా వేసే వరకు పోరాటం ఆగదు: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

- టీఎస్పీఎస్సీ చైర్మన్,బోర్డు సభ్యులపై నిరుద్యోగులకు నమ్మకం లేదు
- పేపర్ లీకేజీల కుంభకోణం వెనుక కల్వకుంట్ల కుటుంబం హస్తం
- గ్రూప్-2 అభ్యర్థులపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలి
- భారీ పోలీసు బలగాల మధ్య ముగిసిన ఆర్ఎస్పీ సత్యాగ్రహం
- రాష్ట్రవ్యాప్తంగా బీఎస్పీ నాయకుల అరెస్టు,విడుదల



**హైదరాబాద్ ,సమ సమాజం:** గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేసే వరకు నిరుద్యోగుల పక్షాన బీఎస్పీ నిరంతరం పోరాడుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు.శనివారం తన నివాసంలో చేపట్టిన సత్యాగ్రహ దీక్ష ముగిసిన అనంతరం ఆయన ప్రత్యేకంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు.గన్ పార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష పిలుపునిస్తే,కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకుని గృహనిర్బంధం చేసిందని ఆరోపించారు.అధికార పార్టీ నేతల ప్రోద్బలంతో ఆర్టీసీ కార్మికులు రాజభవన్ ముట్టడిస్తే, ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేస్తే తప్పు లేదు కానీ,ప్రతి పక్షనేతలు శాంతియుతంగా దీక్షలు చేస్తే మాత్రం గృహనిర్బంధం చేయడం ఎందుకని ప్రశ్నించారు.రాబోయే రోజుల్లో కేసీఆర్ పై ప్రజలు తిరగుబాటు చేసి ఫామ్ హౌజ్ కు పరిమితం చేయాలన్నారు. రాజ్యాంగం ప్రకారం శాంతియుతంగా ఎవ్వరైనా ధర్నా చేసుకోవచ్చు కానీ,రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేసీఆర్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. పోలీసులను నమ్ముకునే ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో నియంత పాలన సాగిస్తున్నారని విమర్శించారు. లక్షలాదిమంది నిరుద్యోగుల కోసమే బీఎస్పీ పోరాటం చేస్తుంది తప్ప,ఫామ్ హౌజ్ ల కోసం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్లు గుర్తొచ్చాయా అని కేసీఆర్ ను ప్రశ్నించారు.పేపర్ లీకేజీలతో సంబంధం ఉన్న టీఎస్పీఎస్సీ చైర్మన్, బోర్డు సభ్యులతో మళ్ళీ పరీక్షలు పెడుతున్నారని విమర్శించారు. టీఎస్పీఎస్సీ నిర్వహించే గ్రూప్-2 పరీక్షలు తక్షణమే వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు నెలలోనే గురుకుల బోర్డు,గ్రూప్ -2, జూనియర్ లెక్చరర్స్,డిగ్రీ లెక్చరర్స్ వంటి అనేక రకాల రాత పరీక్షలు ఎలా పెడుతారని ప్రశ్నించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలన్నారు.వివిధ పరీక్షలకు వేర్వేరు సిలబస్ ఉంటుందని అభ్యర్థులు ఎలా ప్రిపేర్ అవుతారని అన్నారు.నిరుద్యోగులు కూడా మనుషులేనన్న ఆయన మర మనుషులు కాదన్నారు. తెలుగు అకాడమీ గ్రూప్-2 సిలబస్ కు సంబంధించిన మెటీరియల్ ముద్రించి, ఇవ్వడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. కోచింగ్ నిర్వాహకుడు అశోక్ ను జైల్లో పెట్టడం బాధాకమన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ ఫ్యాకల్టీ రియాజ్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి ఇబ్బంది పెట్టడం అన్యాయమన్నారు. అధికార పార్టీ ధర్నాలు చేస్తే పోలీసులు ఒక రూల్ పాటిస్తూ, ప్రతిపక్ష పార్టీలు ధర్నాలు చేస్తే మాత్రం అడ్డుకుంటున్నారని విమర్శించారు. అధికార పార్టీ వాళ్లకు పోలీస్ బందోబస్తు ఇస్తూ, ప్రతిపక్ష పార్టీల నేతలపై పోలీసులు అక్రమంగా కేసులు పెడుతున్నారన్నారు. కల్వకుంట్ల కుటుంబం గ్రూప్-2 పోస్టులు అమ్ముకున్నారనే అనుమానం నిరుద్యోగులు కలుగుతుందన్నారు.నిరుద్యోగ వ్యతిరేక పాలన అంతం అయ్యే వరకు బీఎస్పీ పోరాటం చేస్తుందన్నారు. పేపర్ లీకేజీల మీద అసెంబ్లీలో అధికార,ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ఎందుకు మాట్లాడలేదన్నారు.నిరుద్యోగులు మీకు ఓటు వేయలేదా లేక భవిష్యత్తులో వేయరని మాట్లాడడం లేదా అని అన్నారు. పేపర్ లీకేజీ అయినప్పుడు మంత్రి కేటీఆర్ నిరుద్యోగులకు ఫ్రీ కోచింగ్, ఫ్రీ మెటీరియల్ హామీ ఇచ్చి విస్మరించడాన్నారు.కల్వకుంట్ల కుటుంబం నుంచి తెలంగాణ ప్రజల విముక్తి కోసం ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్-2 అభ్యర్థులకు మద్దతు తెలిపిన బీఎస్పీ నాయకులు,కార్యకర్తలను ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకొని ముందస్తు అరెస్టు చేశారన్నారు.

# కొత్త నోటిఫికేషన్ రద్దుచేసి ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలి

**ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధురిమ డిమాండ్**

**రోడ్డుపై వంట - వార్పు తో ఏఎన్ఎంల నిరసన**

**బీజేపీ రాష్ట్ర నాయకురాలు భోగ శ్రావణి సంఘీభావం**




**జగిత్యాల,సమ సమాజం:** రాష్ట్ర ప్రభుత్వం జూలైలో ఏఎన్ఎంల రిక్రూట్మెంట్లు కోసం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ ను రద్దు చేసి 16 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ కోరారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలు తమ సర్వీస్ ను క్రమబద్ధికరించాలని డిమాండ్ చేస్తూ 8 రోజులుగా వివిధ రీతుల్లో ఏఎన్ఎంలు రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తున్నారు. శనివారం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు ఏఎన్ఎంలు మధురిమ ఆధ్వర్యంలో వంటా - వార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారు. వీరికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ భోగ శ్రావణి సంఘీభావం తెలిపారు. గ్రామ దేవతలుగా భావించే ఏఎన్ఎం లు కరోనా సమయంలో కుటుంబాలను వదిలి ప్రజల ఆరోగ్యాల కోసం పనిచేశారని ఈసందర్భంగా భోగ శ్రావణి గుర్తు చేశారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, అలాగే వీరిని ప్రభుత్వం రెగ్యులరైజు చేయాలని డిమాండ్ చేశారు.దఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేసిన వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన మాదిరిగా మమ్మల్ని కూడా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మా డిమాండ్లు నెరవేర్చాలని నిరసన తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మధురిమ మండిపడ్డారు. ఏఐటీయూసి ఆదేశాల మేరకు భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని నాయకురాలు మధురిమ తెలిపారు. ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేస్తామని ఈనెల 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తెలుపాలని లేకుంటే 16 నుండి సమ్మె చేస్తామని మధురిమ హెచ్చరించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడితే హక్కులు సాధించుకోవచ్చని తెలిపారు. ఆర్డీఓ కార్యాలయం ముందు జిల్లాలోని ఏఎన్ఎం లు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన చేస్తూనే రోడ్డుపై వంటలు చేసి అక్కడే భోజనాలు చేశారు. మధురిమతో పాటు ఎలిజబెత్ రాణి, రమాదేవి, మేరీ, పి.శిరీష, పద్మ, కోమల, శిరీష, జమున, శారద, చిలుకమ్మ, నీరజ, స్వరూప, గణిత, రజిత, సరోజ, సౌజన్య,సుశీల,సునీత, జయప్రద, పుష్ప, సమతా, రజితబాయి, సమంత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## గౌడ హాస్టల్ నూతన ప్రమాణ స్వీకారోత్సవం శుభం కన్వెన్షన్ నాగోల్ ఫంక్షన్ హాల్‌లో



**ఆలేరు ,సమ సమాజం:** ఈరోజు నాగోలు శుభం కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో గౌడ హాస్టల్ నూతన ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి మన ప్రియతమ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా గౌడ కులస్తులు ప్రజాప్రతినిధులు అతిథులుగా హాజరు కావడం జరిగినది ఈ కార్యక్రమంలో గౌడ హక్కుల పోరాట సమితి నాయకులు ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల మాస మధుసూదన్ గౌడ్ పాల్గొని గౌడ హాస్టల్ నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులను గౌడ హాస్టల్ అధ్యక్షుని మోతే చక్రవర్తి గౌడ్ ను సన్మానించడం జరిగిందిద.

## గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలి



**నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు**

**మునుగోడు సమ సమాజం:** గ్రూప్ 2 పరీక్షను వాయిదా వెయ్యాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేపట్టిన సత్యాగ్రహ దీక్ష ఘన్ పార్క్ కు వెళ్లకుండా పోలీసులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గృహ నిర్భందం చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కమిటీ పిలుపుమేరకు జాతీయ రహదారి నిర్భందాన్ని చేపట్టడానికి వెళ్తున్న మండల నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అక్రమంగా అరెస్ట్ చేసి గృహ నిర్భందం చేయడాన్ని ఖండిస్తున్నాం ప్రభుత్వం ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన మా ఉద్యమం ఆగదు. గ్రూప్ 2 పరీక్షలను వెంటనే వాయిదా చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి వంటేపాక ప్రసాద్, మండల మాజీ అధ్యక్షుడు పందుల హరీష్, బీఎస్పీ సీనియర్ నాయకులు పందుల సురేష్, ఇరపురి జనార్ధన్, తీగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం

**ఆలేరు ,సమ సమాజం:** మేడ్చల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నూతనంగా నియమితులైన మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి కర్ణాటక ఎమ్మెల్యే రిజ్వాన్ హర్షద్ తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూరి వజ్రేష్ యాదవ్ టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పోగుల నరసింహారెడ్డి కొత్త కిషోర్ గౌడ్ ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల మాస మధుసూదన్ గౌడ్ మేకల శ్రీనివాస్ గౌడ్ మేడ్చల్ నియోజకవర్గం చెందిన ముఖ్య నాయకులు సమావేశం పాల్గొన్నారు



Edited, Printed, Published & owned by GOSUKONDA PRUDHVIRAJU, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at Panidhar PUBLICATIONS. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: GOSUKONDA PRUDHVIRAJU,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in